

స్వతంత్ర భారతదేశాన్ని పాలించే నాయకులు వారి మాతృ భాషలోనే మాట్లాడుతారు, అన్యదేశాల భాషను పలకరు.
- సర్దార్ వల్లభాయ్ పటేల్

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.


సంపుటి : 01 సంచిక : 06 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 16-08-2020 ) పేజీలు : 6

janaswaramNEWS 9642067900


## విశాఖలో భారీగా నిల్వ ఉన్న అమ్మోనియం నైట్రేట్ నిల్వలపై ప్రభుత్వాన్ని హెచ్చరించిన బొలిశెట్టి సత్యనారాయణ గారు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నంలోని పోర్టు ట్రస్టులో అమ్మోనియా నిల్వలు భారీగా ఉన్నాయని, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదం పొంచి ఉందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పర్యావరణ సంరక్షణ వేత్త శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భారత్ కు ఏటా 2.50 లక్షల టన్నుల వరకూ దిగుమతి అవుతోందని అన్నారు ( వివరాలు 3 లో )

## అమూల్య స్వచ్ఛంద సేవా సంస్థలో అన్నదానం చేసిన జనసేన నాయకులు

నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు అమూల్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు, జనసేన నాయకులు టోనీబాబు గారు స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ దివ్యాంగుల వసతి గృహం లో పొన్నవోలు సుశీలమ్మ గారి మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుమారుల సౌజన్యంతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు టోనీబాబు గారు మాట్లాడుతూ నా చిన్నతనం నుండి నేను చేసే సేవలకు నాకు సహాయం అందిస్తూ నన్ను ముందుకు నడిపించిన సేవామూర్తి, సహనశీలి, మానవతామూర్తి మా అమ్మమ్మ సుశీలమ్మ గారి ఆత్మ శాంతించాలని, ఇంకా తాము చేయబోయే ప్రతికార్యక్రమంలోనుకుటుంబసభ్యులసహాయ, సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదములు తెలిపారు. అలాగే స్వర్ణ దీపం కు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. జనసేన నాయకులు టోని బాబు గారు అన్నారు .

## చట్టాలపై ప్రచారం తప్ప మహిళల మానప్రాణాలకు రక్షణ ఏదీ ?





న్యూస్ ( జనస్వరం ) : రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించేందుకే దిశ చట్టం తీసుకొచ్చాం, దిశ స్టేషన్లు పెట్టాం అని ప్రచారం చేసుకొంటున్న ప్రభుత్వం గిరిజన మహిళలపై దాష్టీకాలకు పాల్పడుతున్నా చర్యలు తీసుకొనేందుకు పోలీసులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రచారం తప్ప మహిళల మానప్రాణాలకు రక్షణ లభించడం లేదు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం పరిధిలోని శివాపురం తండాలో గిరిజన మహిళ శ్రీమతి రమావత్ మంత్రుబాయిని అధికార పార్టీకి చెందిన ఓ వడ్డీ వ్యాపారి ట్రాక్టర్ తో తొక్కించి హత్య చేయడం అమానవీయం. ఆ ఘటన గురించి తెలుసుకొంటే హృదయం ద్రవించింది. మృతురాలి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. అటవీ భూమిని సాగు చేసుకొంటున్న ఆ గిరిజన కుటుంబంపై కిరాతకానికి పాల్పడ్డ ఆ వడ్డీ వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ( వివరాలు 5లో )

## మానవత్వంతో ఓ మాతృమూర్తికి జీవం పోసిన జనసైనికులు



ఖమ్మం ( జనస్వరం ) : ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జనసేన వీరమహిళ తలుగు రమ్య శ్రీ గారి తల్లి తలుగు ఈశ్వరి గారికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ఆపరేషన్ చేయించి అండగా నిలబడిన జనసేన ఎన్ఆర్ఐ జనసైనికులు మండేలబాబి నాయుడు, మల్లు పాండురంగ, కునుకు రామకృష్ణ గారు ఆదుకున్నారు. ఎంతో మంది చిన్నారులకు వృద్ధాప్యంలో ఉన్న ముసలి వాళ్లకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు సహాయ సహకారాలు అందించి వాళ్ళ ప్రాణాలు నిలబెట్టటం జరిగింది. ఆయన స్ఫూర్తితో జనసైనికులు పవన్ కళ్యాణ్ గారి అభిమానులుగా జనసేన వీర మహిళ తలుగు రమ్యశ్రీ గారి తల్లి తలుగు ఈశ్వరి గారి ఆపరేషన్ నిమిత్తం మేమున్నామని భరోసా గా నిలబడి గల్ఫ్ దేశాల్లో ఉన్నటువంటి జనసేన ఎన్నారై మండేల బాబి నాయుడు గారు, మల్లు పాండురంగ గారు, కునుకు రామకృష్ణ గారు మరియు కొంతమంది జనసైనికులు జనసేన వీర మహిళలు సహాయంతో 1 లక్ష 65 వేల రూపాయలతో ఆ తల్లికి ఆపరేషన్ చేయించడం జరిగింది. ఆపరేషన్ విజయవంతం అయింది. ( వివరాలు 4లో )

## విజయవాడలోని స్వర్ణ ప్యాలెస్ హోటల్లో జరిగిన ప్రమాద ఘటనపై జనసేన నాయకుల దిగ్భ్రాంతి

జగ్గయ్యపేట ( జనస్వరం ) : విజయవాడలోని స్వర్ణ ప్యాలెస్ హోటల్లో జరిగిన ప్రమాద ఘటనపై జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన నాయకులు కిషోర్ కుమార్, బాడిశ మురళి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడలోని ఒక ప్రైవేటు ఆస్పత్రి ఈ హోటల్‌ను లీజుకు తీసుకొని, అందులో కరోనా వైరస్ సోకిన పేషెంట్లను ఉంచి చికిత్స అందిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిన ఈ ప్రమాదంలో మన జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన వారు కూడా ఉన్నారు అని, ఆరోగ్య మరియు అగ్ని మాపక శాఖల అధికారులు నిర్లక్ష్యం రెండు శాఖల మధ్య సమన్వయ లోపం కనపడుతుంది అని హోటల్ యాజమాన్యాన్ని బలిపశువుని చేయటం సరికాదని, ఆస్పత్రి యాజమాన్యానిదే పూర్తి బాధ్యత అని, అగ్నిమాపక అధికారుల వివరణ చూస్తుంటే ఆస్పత్రి యాజమాన్యాన్ని వెనకేసుకొస్తున్నట్టు ఉందని వారు తెలిపారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఆస్పత్రిగా మార్చటానికి అనుమతులు ఎందుకు ఇచ్చారని ఈ సందర్భంగా వారు తెలిపారు. అలానే ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని, అదేవిధంగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేలుకొని తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాలునికి ఆర్థిక సహాయం 1 లక్ష 43 వేల రూపాయలు చేసిన జనసేన నాయకులు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నంలోని జి వి ఎం సి 85 వార్డ్ లో ఉన్నటువంటి ఫార్మాసిటీ కాలనీ కి చెందిన బి ఉద్దేశ్ లుకేమియా (క్యాన్సర్) తో బాధపడుతున్న మూడు సంవత్సరాల బాలునకు సి ఎమ్ సి, వెల్లూరులో జరుగుచున్న మెడికల్ ట్రీట్మెంట్ నిమిత్తమై కలక్ట్ చేసిన మొత్తం రూ. 1,43,000/- జనసేన పార్టీ పి ఎ సి సభ్యులు & గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ కోన తాతారావు గారు మరియు ఉత్తరాంధ్ర సంయుక్త పార్లమెంటరీ కమిటీ జాయింట్ కన్వీనర్ & గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు శ్రీ గడసాల అప్పారావు గార్ల చేతులు మీదుగా జనసేన పార్టీ తరఫున ఫార్మాసిటీ కాలనీలో ఆ బాలుడు ఫ్యామిలీకి నగదు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కోన తాతారావు గారు మాట్లాడుతూ ఆ బాలుడు త్వరగా కోలుకోవాలని అని ఆకాంక్షించారు , ఈ కార్యక్రమంలో ముఖ్య భూమిక పోషించిన దాసరి రమేష్ బాబును, గవర వెంకటేశ్వరరావును, నేవల్ డాక్ యార్డ్ ఉద్యోగులను మరియు జనసైనికులను అభినందించారు.

## 2024 లక్ష్యంగా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తాము : తిరువూరు చిరంజీవి యువత



తిరువూరు ( జనస్వరం ) : తిరువూరు నియోజకవర్గ చిరంజీవి యువత కమీటీ కొత్తగా ఎన్నికయ్యింది. పగడాల లక్ష్మణ రావు గారు, ఉపాధ్యక్షులు క్రిష్ణాజిల్లా (పశ్చిమ) చిరంజీవి యువత ఆధ్వర్యంలో కొత్తగా తిరువూరు నియోజకవర్గ, టౌన్ కమీటీ, మండల కమీటీలు ఏర్పాటు చేశారు. కొత్తగా ( వివరాలు 3 లో )

## మత్స్యకార కుటుంబాలకి నిత్యావసర సరుకులు అందించిన జగ్గయ్యపేట జనసైనికులు



జగ్గయ్యపేట ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తితో, జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి మండలంలో భీమవరం గ్రామంలో గల కుటుంబాలకి సంబంధించిన మత్స్యకారులకి కరోనా దృష్ట్యా జీవనం గడవడం తీవ్ర ( వివరాలు 3 లో )

సంపాదకీయం

# అవినీతి ఆలోచన ధోరణి ! అంతమెప్పుడు ???



అవినీతి, మన ప్రజల రోజువారీ జీవితాల్లో అది కూడా భాగమైపోయింది. మరీ పుస్తకంలో రాసింది రాసినట్లు ప్రతిదానిని అనుసరించడానికి ఎవరికీ సాధ్యం కావడం లేదు. సామాన్యుడికి సమయం లేదు, అధికారుల ఆశకి అంతు లేదు. ఈ రెండింటిని తృప్తి పరిచేది ఒక్క అవినీతి మాత్రమే. అన్ని సక్రమంగా ఉన్నా ఎంతో కొంత ముట్టజెప్పాల్సిన పరిస్థితి ఉన్నప్పుడు ఎంతో ప్రయాస పడి అన్ని సక్రమంగా చేయాలనే భావన సగటు సామాన్యుడిలో కూడా ఉంది.

పోనీ అవినీతిని ఎదిరించి పని చేసుకుందామంటే పని జరగదు. ఫిర్యాదు చేసినా సత్వరంగా న్యాయం జరుగుతుందని నమ్మకం లేదు. వీటన్నింటి వలన అవినీతి అనేది అన్ని చోట్లా పెరిగిపోతుంది. ఒకరిద్దరు నీతిగా పనిచేస్తున్నా ఆ ఒకరిద్దరంటే మిగిలిన అధికారులకి భయం పెరిగిపోయి, మిగిలిన వారందరూ వారికి వ్యతిరేకం అయిపోయి పని చేయడం కష్టతరం చేసేస్తారు. ఇలా కష్టాలు ఎదురైనప్పుడు తమ ముందుండేవి రెండే దారులు. ఒకటి తాము నమ్ముకున్న సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయలేక ఉద్యోగం మానేయడం, లేదా నచ్చకపోయినా సిద్ధాంతాలను పక్కనబెట్టి అవినీతి మార్గాన్ని ఎంచుకోవడం. మొదటిది అందరూ చేయలేరు. తన మీద ఆధారపడి ఉన్న కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. ఈ ఉద్యోగం మానేసి వారిని బాధ పెట్టలేక, నమ్మిన సిద్ధాంతాలకు న్యాయం చేయలేక ఎంతో మంది మారిపోతున్నారు. ఇలాంటి వారు అవకాశం వస్తే తప్ప అవినీతి చేయరు. ఎందుకంటే వారిని ఎప్పుడు వెంటాడుతూనే ఉంటుంది అని నా అభిప్రాయం. వీటన్నింటికి నాకు తెలిసినంతవరకు ఒకటే పరిష్కారం. అవినీతిని ఎదురించి నిలబడిన వారికి తోడుగా నిలబడేంతలా సమాజం పురోగతి చెందాలి. అలా జరగాలంటే ప్రభుత్వాలు అవినీతిపై పోరాటం చేసేవారికి అండగా నిలబడతాం అనే ధైర్యం కలిగించాలి. ఇటువంటి కేసుల్లో విచారణ శిక్ష త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలి. అవినీతి చేయాలనుకునే అధికారుల్లో అవినీతిని ప్రోత్సహించే ప్రజలలో భయం పెరగాలి. మంచి మాటలు విని మారిపోయే స్థితిని మనమెప్పుడో దాటిపోయాం అనేది నా అభిప్రాయం.

ఈ అవినీతి కొంతమంది రాజకీయ నాయకులకి చాలా అవసరం. ఎందుకంటే వీరి జేబులు నిండేది ఇలా అవినీతి జరిగినప్పుడే కదా. అందుకే మంచి ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చిన వారిని ఎలాగైనా ప్రజల దృష్టిలో వచ్చిన వారు కూడా అందరూ లాంటి వారే అనే అబద్ధపు భావన కలిగేలా చేస్తారు ఈ అవినీతికి అలవాటు పడిన నాయకులు. కొత్తగా వచ్చిన వాడి దగ్గర గుండు కొట్టించుకోవడం కంటే మనకి తెలిసిన వాడు, ఎప్పటినుంచో వున్న వాడైతే మనకు మంచిదని ప్రజలు కూడా ఆలోచించి వారికే ఓట్లేసి అందలమెక్కిస్తున్నారు, అవినీతిలో బ్రతికేస్తున్నారు. ఈలాంటి దుస్థితి ఎప్పుడు మారుతుందో వేచి చూడాల్సిన పరిస్థితి.

అలా అవినీతిలో అందరిలాగే బ్రతికేస్తున్నాము అనుకుంటున్నారు కానీ, ఈ సమాజంలో కొందరు ఎదిగినట్లు మనం ఎందుకు ఎదగలేకపోతున్నాము అని ఆలోచిస్తున్నారు. కానీ దానికి కారణం తామే అనే నిజాన్ని మాత్రం ఒప్పుకోలేకపోతున్నారు. ఇది నిజం..!! బద్ధకాన్ని మన నరనరాల్లో నింపేసి వారి ఉచిత పథకాలకి మనల్ని బానిసలుగా చేసుకొని వారు రాజ్యాలనేలుతున్నారు, మనం మాత్రం వారిలా ఉండాలి వీరిలా ఉండాలి అని కలలు కంటూ బ్రతికేస్తున్నాం. అందరికీ అన్ని కావాలి, కానీ వాటి కోసం కష్టపడడానికి మాత్రం బద్ధకం. అందరికి కష్టపడి పైకి ఎదగడానికి సమానంగా అవకాశాలు ఉండాలి. వారు పడిన కష్టాన్ని బట్టి వారికి ఫలితాలు ఉండాలి. అప్పుడే అది సమసమాజం అవుతుందని నా అభిప్రాయం..!!

మనిషిగా పుట్టినందుకు, సమాజంలో ఒకడిగా ఆ సమాజపు నియమాలకు లోబడ్డే జీవించడం అనేది తప్పనిసరి అయిన విషయం. కొన్ని నియమాలు తప్పనిసరిగా పాటించాల్సినవి. కాబట్టి పాటిస్తాం, మరికొన్ని మనకు తెలియకుండానే అందరూ పాటిస్తున్నారని అనుసరించేస్తాం. ప్రతి ఒక్కరికి జీవితంలో చాలా సందర్భాల్లో కుటుంబం చేయలేని సాయం అవసరం అవుతుంది. ఆ సాయం సమాజం నుండి నువ్వు పొందాలంటే మనం కూడా సమాజంలో భాగమే అని ఆ సమాజంలో ఉన్నవారందరికీ ఎప్పుడూ, లేదా కనీసం అప్పుడప్పుడు అయినా గుర్తు చేస్తూ ఉండాలి. తమకి నచ్చకపోయినా సమాజానికి నచ్చినట్లుగా జీవించలేక నటిస్తూ నలిగిపోయేవారు ఎంతోమంది. కనీసం సమాజంతో అవసరం లేకుండా, తనకు నచ్చినట్లు బ్రతికే స్థాయికి సమయం పడుతుంది. ఆ సమయంలో అయినా నటించక తప్పదు. అందరూ ఆ బంధనాల నుండి తప్పించుకోవాలని జీవితంలో పోరాడేవారే. అయితే కొంతమందికి కుటుంబరీత్యానో, పరిస్థితుల దృష్ట్యానో కష్టపడడం అలవాటు అయి తొందరగా సమాజాన్ని శాసించే స్థాయికి ఎదుగుతారు. కొంతమందికి ఆ స్థాయికి ఎదగాలని ఉన్నా, పరిస్థితుల ప్రభావం వలనో సరైన ప్రయత్నం లేకపోవడం వలనో అనుకున్న స్థాయికి వెళ్ళలేక ఉన్న స్థాయి లో బ్రతకలేక నలిగిపోతూ పైకి నవ్వు నటించే వారే ఎక్కువ మంది. సమాజం అంటే కొందరికి నచ్చినట్లు అందరు బ్రతకడమేమో అని అప్పుడప్పుడూ అనిపిస్తూ ఉంటుంది.

మనకి తెలియకుండానే మనం రోజూ చేసే పనులు, మనం తీసుకునే ఎన్నో కీలకమైన ఎన్నో నిర్ణయాలు ఆ సమాజం ప్రభావితం చేసినవే అయ్యి ఉంటాయి. దీనికి సరైన ఉదాహరణ ఎన్నికలు. కొంతమంది తమకు ఇష్టం లేకపోయినా తమ కుటుంబ సభ్యులు ఎప్పటి నుంచో వేస్తున్నారని ఒకే పార్టీకి ఓట్లు వేస్తారు. కొంతమంది అయితే వ్యక్తి గురించి అసలు పట్టించుకోరు, ఎక్కువ మంది అనుకుంటున్నారని ఒక వ్యక్తికి ఓట్లేస్తారు.

వీరిలో ఎవ్వరిని కూడా మీద తప్పు అని నిందించకూడదు. వంశ పారంపర్యంగా ఓట్లేసే వారిని మీరు చేసేది తప్పు అంటే అది వారిని మాత్రమే కాదు ఎంతో కాలం నుండి ఓట్లేస్తున్న వారి కుటుంబ సభ్యులని కూడా నిందించినట్లు. అందుకే చాలా మంది గుడ్డిగా ఒక వ్యక్తి గురించి సరైన అవగాహన లేకపోయినా ఆ వ్యక్తికి వోటేసేసి వారి నిర్ణయాన్ని గట్టిగా నమ్మేసి తప్పు అన్న వారిపై తిరగబడతారు. తాము తీసుకున్నది సరైన నిర్ణయమే అని నిందించిన వారు ఒప్పుకునేంత వరకు అన్ని విధాలా వాదిస్తూనే ఉంటారు. ఇలాంటి వారితో వాదించడం వ్యర్థం అని నా అభిప్రాయం. వారికి వారుగా తెలుసుకొని మారితే తప్ప మనం వారి ఆలోచనా విధానాన్ని మార్చలేము. మరి కొంతమంది మాత్రం ఎక్కువమంది ఎవరికి ఓట్లేద్దాం అని అనుకుంటున్నారో వారికే ఓట్లేస్తారు. ఈ ఆలోచనా విధానాన్ని రాజకీయ నాయకులు తమకి అనుకూలంగా మార్చుకొని ప్రజలని ప్రభావితం చేసేలా మాట్లాడి, వారి ఆలోచనా ధోరణిని మార్చి, మాయ చేసి అధికారం చేజిక్కించుకుంటున్నారు. వీరందరి ఆలోచనా విధానాన్ని మార్చడం అనేది అంత సులభమైన విషయం కాదు, మార్చలేము కూడా. ఎందుకంటే ఎంతైనా మనుషులం కదా, మనకి గర్వం ఎక్కువ. ఎవడో చెప్తే విని చేస్తే చెప్పినోడు గొప్ప అని ఒప్పుకున్నట్లు భావించే వారు ఎక్కువమంది ఉన్నారు మనం బతుకుతున్న సమాజంలో. చాలా వరకు మనలో ఎవరూ వేరొకరు గొప్ప అని ఒప్పుకోవడానికి ఇష్టపడరు. మళ్ళీ రాజకీయ నాయకులు చెప్పిన మాటలు విని ఓట్లేసి గెలిపించినప్పుడు ఈ అహం అడ్డు రాదు అనుకుంట. ఎందుకంటే ఒక మనిషి గొప్పోడు అని అందరూ ఒప్పుకుంటేనే వాడు గొప్పోడు. మనతో పాటు తిరిగి మనకి మంచి చెప్పినోడు మనకంటే గొప్పోడు అని ఒప్పుకోవాల్సి వస్తుందని భావంతో చెప్పిన మంచిని కూడా పెడచెవిన పెడుతున్నారు.

వీరి భావజాలాన్ని మార్చి ఎవరికి వారే గొప్పవారు అనే భావన కలిగించాలనే ఆలోచన, అధికారంలో ఉన్న అవినీతి రాజకీయ నాయకులకి ఉండదు. ఎందుకంటే వాళ్ళ భావజాలం మారితే తమకే అధికారం ఉండదు అనే విషయం వారికి తెలుసు. అందుకే ఎప్పటికీ వారిని అలా తాయిలాలు ఇచ్చి బానిసలుగా బ్రతకనిస్తారే తప్ప, వారి బ్రతుకులు బాగు చేసుకునే విధంగా ఎదగడానికి ఎటువంటి చర్యలు తీసుకోరు. ఇది ఎన్నో ఏళ్ళ నుండి మనలో పాతుకుపోయి, మనతో కలిసి జీవనం సాగిస్తూ, మనతో పోటీపడి ఎదుగుతున్న ఒక చీడపురుగు. ఈ చీడపురుగుని ఒకే రోజులో తొలగించలేము. ఒకొక్కరిగా అందరూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒకరు సమానమే, ఏ ఒకరు గొప్పవారు కాదు అనే భావం కలిగిన నాడే మార్పు సాధ్యం. అంతవరకూ సమాజాన్ని అడ్డుగా పెట్టుకొని మనల్ని ప్రభావితం చేసి పబ్బం గడుపుకోవాలనుకునే రాజకీయ నాయకుల కుట్రలని గమనిస్తూ వారి వలలో పడకుండా జాగ్రత్త పడుతూ ముందుకు సాగుతూ ఆశించిన మార్పుకై ఎదురుచూడడం ఒక్కటే మనం చేయగలిగింది.

ఇటీవల ఒకానొక తహసీల్దారు ఇంట్లో అవినీతి చేస్తూ ఏసిబి వారికి ప్రత్యక్షంగా దొరుకుతూ దాదాపుగా రూ.1కోటి 50లక్షలు దొరికాయి అంటే అవినీతి ఎంతలా రాజ్యం ఏలుతోందో అర్థం అవుతోంది? ఆ అవినీతి అధికారి ఇది మొదటిసారి కాదు మూడో సారి ఇలా ప్రత్యక్షంగా దొరకడం. ఇలా అవినీతి చేస్తున్న వ్యక్తులను తిరిగి ప్రభుత్వ విధుల్లోకి ఎలా అనుమతిని ఇస్తున్నారో అర్థం కావడం లేదు. మారాల్సింది ప్రజలు, వారికి అనూలంగా ఉన్న చట్టాలు. ఒక వ్యక్తి అంత మొత్తంలో అవినీతి చేస్తూ 3 సార్లు దొరికినా మళ్ళీ ప్రభుత్వ విధుల్లోకి తీసుకున్నారు అంటే చట్టాలు ఎంత బలహీనంగా ఉన్నాయో అర్థం అవుతోంది. బాధాకరమైన విషయం ఏంటంటే దేశంలోనే అత్యంత అవినీతి కేసుల్లో ఉండి ఇప్పటికీ ఆ కేసులు కొనసాగుతుండగా ఆ వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వడం మన దౌర్భాగ్యం. ఒక మండల అధికారి అంత అవినీతి చేసినప్పుడు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఇంకా ఎంత అవినీతి చెయ్యొచ్చు అని సగటు మానవుడికి సందేహాలు రావచ్చు. ఇక్కడ మారాల్సింది ప్రజలు, ప్రభుత్వ చట్టాలు. అవినీతి చేసే వారు మారాలనుకోవడం మన భ్రమ. గతంలో పాలించిన కొందరు పెద్దలు ఈ బహిరంగ అవినీతిని అదుపుచేయలేక అప్రతి ష్టపాలైన విషయం అందరికి తెలుసు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఏనాటికైనా ఈ పాలకులు కూడా వారి చెంతనే చేరిపోతారు. ఎక్కడెక్కడ బహిరంగ అవినీతి జరుగుతుందో పాలకులకు తెలియందికాదు. అందుకే అన్నివర్గాల ప్రజలను నిత్యం వేధిస్తున్న అవినీతిపై దృష్టిపెట్టాలి. చీకట్లో మూడోకంటికి తెలియకుండా జరుగుతున్న అవినీతిని అరికట్టలేకపోతేపోయారు. ప్రజల ముందు బాహాటంగా జరుగుతున్న అవినీతిపై ఉక్కుపాదం మోపాలి.

By
సత్య ప్రసాద్
ట్విట్టర్ ఐడి : YoursSatya
www.Yourssatya.blogspot.com

### విశాఖలో భారీగా నిల్వ ఉన్న అమ్మోనియం నైట్రేట్ నిల్వలపై ప్రభుత్వాన్ని హెచ్చరించిన బొలిశెట్టి సత్యనారాయణ గారు

( మొదటి పేజీ తరువాయి)

బీరూట్ భారీ పేలుడు ప్రమాదం యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసిందని అన్నారు. ఈ ప్రమాద ఘటన అమ్మోనియం నైట్రేట్ నిల్వ ఉంచే దేశాలను అప్రమత్తం చేసేలా చేసిందని, ఏమాత్రం అశ్రద్ధ వహించినా మానవ ఊహకు అందని ప్రమాదం జరుగుతుందని అన్నారు. మన భారతదేశంలో అమ్మోనియం నైట్రేట్ దిగుమతి అయ్యే ఏకైక ప్రాంతం విశాఖపట్నం మాత్రమే. కేంద్ర ప్రభుత్వం కూడా రక్షణ సౌకర్యాల దృష్ట్యా ఒక విశాఖ నగరానికే అనుమతిని ఇచ్చింది. ఇక్కడి నౌకాశ్రయానికి ప్రతి ఏటా 2.50 లక్షల టన్నుల అమ్మోనియం నైట్రేట్ దిగుమతి అవుతోంది. లెబనాన్ రాజధాని బీరూట్ లో జరిగిన ప్రమాదానికి ప్రధాన కారణం భారీగా నిల్వ ఉంచిన అమ్మోనియం నైట్రేట్ నిల్వ కారణం అని గుర్తుంచుకోవాలి అని అన్నారు. బీరూట్ లో జరిగిన ప్రమాదంలో కేవల 2700 టన్నుల మాత్రమే అని స్పష్టం అని చేశారు. విశాఖ పట్నంలో సగటున 30 వేల టన్నుల అమ్మోనియం నైట్రేట్ నిల్వ ఉంటుందని అన్నారు. ఒకవేళ మన విశాఖలో అంత భారీగా నిల్వ ఉన్న అమ్మోనియం నైట్రేట్ వల్ల జరగరాని ప్రమాదం జరిగితే ఊహించలేము. కావున ప్రభుత్వాలు మేల్కొని తగిన చర్యలు తీసుకొని, ఆయా పరిశ్రమలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు హెచ్చరించారు.

### 2024 లక్ష్యంగా జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తాము : తిరువూరు చిరంజీవి యువత

( మొదటి పేజీ తరువాయి )

ఎన్నికయిన చిరంజీవి యువత కమిటీ మాట్లాడుతూ మాకు సినిమాలు సరదాగా భావిస్తూ, రాజకీయాన్ని లక్ష్యంగా భావిస్తామని అన్నారు. సినిమా పరంగా అన్న చిరంజీవిని ఆరాధించినా, రాజకీయంగా మాకు ఎప్పుడు పవన్ కళ్యాణ్ గారే మా మనసుల్లో ఉన్నారు. నియోజకవర్గంలో ఉన్న యువతని రాజకీయాల వైపు మళ్లించి, జనసేన సిద్ధాంతాలను, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం. అలాగే నియోజకవర్గంలో ఉన్న మెగా అభిమానులను ఒక తాటిపైకి తీసుకొచ్చి సినిమా వేడుకలను ఆనందంగా, ఆహ్లాదకరంగా ఉండేలా కార్యక్రమాలు చేస్తూ, 2024 ఎన్నికల నాటికి జనసేన పార్టీని బలమైన శక్తిగా పెంపొందిస్తాం. అందుకు మా వంతు ప్రయత్నంగా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తాం అని అన్నారు.

## ల్యాండ్ పూలింగ్ పేరుతో పేదల స్థలాల సేకరణను అడ్డుకున్న జనసేన నాయకులపై కేసులు




నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం, కొడవలూరు మండలం, కొడవలూరు అరుంధతీవాడ కుటుంబాలకు సంబంధించిన ఇళ్ళ స్థలాలను ల్యాండ్ పూలింగ్ పేరుతో వైయస్సార్ సీపీ నాయకులు మరియు కొడవలూరు రెవిన్యూ అధికారులు అన్యాయంగా దళితుల భూములను ఆక్రమించి అధికార పార్టీ నాయకులకు , అధికారపార్టీ కార్యకర్తలకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ నెల్లూరు జిల్లా జనసేనపార్టీ యువజనవిభాగం అధ్యక్షుడు గునుకుల కిషోర్ మరియు జనసేనపార్టీ వీరమహిళ చెంబేటి ఉష గారు అరుంధతీవాడ గ్రామస్తులతో కలసి రెవిన్యూ అధికారులను అడ్డుకోవడం జరిగింది. పేదలకు అండగా ఉంటూ, యోగ క్షేమాలు చూసుకోవాల్సిన ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు దళితులపైన, జనసేనపార్టీ నాయకులపైన కక్ష సాధింపు ధోరణితో జనసేన నాయకులు గునుకుల కిషోర్ గారిమీద, జనసేన నాయకురాలు చెంబేటి ఉష గారిమీద, కొడవలూరు అరుంధతీవాడ ప్రజలమీద అధికారపార్టీ నాయకుల ప్రోద్భలంతో కొడవలూరు రెవిన్యూ అధికారులు ఈరోజు కొడవలూరు పోలీసు స్టేషన్ లో కేసు నమోదుచేయడం జరిగింది. పేదవాళ్ళ కోసం జనసేనపార్టీ న్యాయపోరాటం చేస్తుంటే, అధికారపార్టీ మాత్రం పేద కడుపు మీద, కష్టాలమీద కొడుతూ లబ్దిపొందుతున్నారు. ఇలాంటి భూటకపు అరెస్ట్ లు జనసేనని భయపెట్టలేవని, బాధితులకు న్యాయం జరిగేవరకు జనసేన పోరాటం ఆగదని అన్నారు. న్యాయపరంగా పోరాటం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామని నెల్లూరు జిల్లా జనసేన నాయకులు బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది.

### ప్లాస్మా ను డోనేట్ చేయండి, ప్రాణదాతలు కండి : శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్

రామచంద్రాపురం ( జనస్వరం ): కరోనా నుండి కోలుకొని మీరు ఎప్పుడూ ఆరోగ్యవంతులుగా ఉండాలని దేవున్ని ప్రార్థిస్తున్నాను. మనిషికి జన్మనివ్వడం అనేది దేవుని సృష్టి. ఈ విపత్కర పరిస్థితులలో కరోనా బారినపడిన ప్రతీ ఒక్కరికీ ప్లాస్మా సహాయంతో చాలామందికి మీరు ప్రాణదాతలు కాగలరు. మానవతా దృక్పథంతో 9848481899 నెంబర్ కి తెలియజేసి నట్లయితే అవసరమైన వారికి ప్రాణదాతలు కాగలరని ఆలోచనతో ఈ మెసేజ్ పెట్టడం జరిగింది దయచేసి ప్లాస్మా డొనేట్ చేయండి ప్రాణదాతలు కండి. ప్లాస్మా దానం చేసిన ప్రతి ఒక్కరికి కూడా రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. కరోనా నుండి కోలుకొని 14 రోజులు క్వారంటైన్ పూర్తి అయిన వారు ఈ విపత్కర పరిస్థితులలో మన వంతు సహాయం గా ప్రతి వ్యక్తి ప్రాణము కాపాడే ఉద్దేశం కొరకు ప్లాస్మా దానం చేయుటకు ముందుకు రావలసిందిగా ప్లాస్మా ను డొనేట్ చేయండి ప్రాణదాతలుకండి. ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నారు.

### జనసేన పార్టీ ద్వారా కరోనాకి ఉచితంగా హోమియో మందు పంపిణీ చేసిన జనసైనికులు



పార్వతీపురం ( జనస్వరం ) : గత కొంతకాలంగా కరోనా మహమ్మారి మన పార్వతీపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో ఎలా విజృంభిస్తోందో మనకు తెలిసిందే. ఒకటి నుండి పది, వంద, వేలల్లోకి వెళ్తోంది. ఇంకా ఈ నెలాఖరుకు దాదాపు అందర్నీ తాకుతుందని వైద్య నిపుణులు అంచనాలు వేస్తున్నారు. ఈ నేపధ్యంలో ప్రజల రుణం తీర్చుకొనేందుకు మా వంతుగా “Government of India... ఆయుష్ department” వారిచే సిఫార్సు చేయబడిన “ఆర్సెనికం ఆల్బమ్-30” అనే హోమియో మందును దాదాపు లక్ష మందికి 30 వేల కుటుంబాలకు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాము. ఇది తెలంగాణలో ఒక తహశీల్దార్ తన పరిధిలో ప్రభుత్వ ఉత్తర్వులతో పంపిణీ చేసి కరోనాను తరిమి కొట్టి విజయం సాధించారు. కాబట్టి ప్రజలు కరోనా పాజిటివ్ ఉన్నవారు తగ్గడానికి, లేనివారు రాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా వాడవచ్చును. ఈ మందు పెద్దవారు 4 గుళికలు, చిన్న వారు 2 గుళికలు ఉదయం, సాయంత్రం భోజనానికి గంట ముందు వేసుకోవాలి. అలా 3 రోజులు వేసుకున్న తర్వాత, మరల 10 రోజుల తర్వాత ఒక డోసు 3 రోజులు వేసుకుంటే కరోనా మీ శరీరానికి చేరదు అని అన్నారు జనసేన నాయకులు. ఈ కార్యక్రమంలో 4 వ వార్డ్ ఇంచార్జ్ జనసేన పల్లే వెంకటేష్, పార్వతీపురం మెగా ఫ్యామిలీ సంఘము ప్రెసిడెంట్ రాజన రాంబాబు, గొర్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

### మత్స్యకార కుటుంబాలకి నిత్యావసర సరుకులు అందించిన జనసైనికులు

( మొదటి పేజీ తరువాయి )

ఇబ్బందులకు గురి అవుతున్న విషయం తెలుసుకుని నియోజకవర్గ నాయకులు ఈమని కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జనసేన పార్టీ తరుపున బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ కరోనా దృష్ట్యా పనులు లేక చాల మంది అనేక రకాలుగా వారి జీవనం సాగించటానికి ఇబ్బంది పడుతున్నారని, మరీ భీమవరం గ్రామంలో ఉన్నటువంటి 20 మంది మత్స్యకార కుటుంబాలు పనులు లేక తినటానికి ఏమి లేక ఇబ్బంది పడుతున్న కుటుంబాలకి తమ వంతుగా సహాయం చేయటం జరిగిందని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ఆయన ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమం తలపెట్టామని, ఎక్కడ కష్టంఉంటే అక్కడ జనసేన పార్టీ ఉంటదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే మీ మీ పరిధిలో ఇబ్బందిలో ఉన్న కుటుంబాలకి మీ వంతుగా సహాయం అందించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మురళి కృష్ణ, కొర్రపాటి గోపీచంద్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

### హిందూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించండి : జనసేన కదిరి ఇంఛార్జ్ భైరవ ప్రసాద్



కదిరి ( జనస్వరం ) : జనసేన పార్టీ కదిరి టౌన్ నందు ఇంతవరకు హిందువులకు స్మశాన వాటికకు స్థలం లేనందున ఎవరైనా హిందూ కుటుంబంలో చనిపోయిన యెడల వారిని రోడ్డు పక్కనే అంత్యక్రియలు చేయాల్సి వస్తుంది. దీనివల్ల రోడ్డు వెడల్పు జరిగినప్పుడు వాటిని తీసివేయాల్సి వస్తుంది. కాబట్టి ఈ విషయంలో కదిరి జనసేన పార్టీ ఆధ్వర్యంలో గతంలో 2018 సంవత్సరంలో 2019 సంవత్సరంలో వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. కానీ, ఇంతవరకు దానిమీద ఎటువంటి చర్య తీసుకోలేదు. ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీ ముకుందా గారికి జనసేన పార్టీ కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించినారు. భైరవ ప్రసాద్ గారు మాట్లాడుతూ స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించకపోతే తప్పకుండా లాక్ డౌన్ అయిపోయిన వెంటనే రోడ్డు పైకి వచ్చి నిరసన తెలియజేస్తామని తెలియజేశారు. ప్రభుత్వం వీలయినంత తొందరగా మా వినతిని ఆలకించి హిందూ స్మశాన వాటిక స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో కదిరి టౌన్ జనసేన అధ్యక్షులు చలపతి, అడ్వకేట్ రవీంద్ర, అంజిబాబు, లక్ష్మణ్ కుటాల, ఈటి లోకేష్, వంశీ, హరీష్, మహేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్కులు, శానిటైజర్లు పంపిణీ, గ్రామాలను పిచికారి చేసిన ఎచ్చర్ల జనసైనికులు



ఎచ్చర్ల ( జనస్వరం ) : జి. సిగడం మండలం గల పెనసం గ్రామం మరియు సేతుభీమవరం, గంగాదరపాలెం గ్రామాల్లో జనసేన పార్టీ జి. సిగడం మండల నాయకులు తాలబత్తుల పైడిరాజు మరియు కార్యకర్తలు కరోనా విస్తృతంగా పెరుగుతుండగా కరోనా అరికట్టే క్రమంలో భాగంగా గ్రామాల్లో జనసేన పార్టీ జి. సిగడం మండల నాయకులు తాలబత్తుల పైడిరాజు మరియు కార్యకర్తలు కరోనా విస్తృతంగా పెరుగుతుండగా కరోనా అరికట్టే క్రమంలో భాగంగా గ్రామాల్లో హైపోక్లోరైడ్ పిచికారి చేయడం జరిగింది. అలాగే ఈగ్రామాల్లో ఉన్నటువంటి సచివాలయ సిబ్బందికి మరియు గ్రామ వాలంటీర్లకు మాస్కులు, శానిటైజర్లు లు పంపిణీ చేయడం జరిగింది.

## మానవత్వంతో ఓ మాతృమూర్తికి జీవం పోసిన జనసైనికులు

( మొదటి పేజీ తరువాయి )

ఆపరేషన్ విజయవంతం అయింది. ఆమె ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారు. మా జీవితంలో మేము ఒక అమ్మ పడుతున్న బాధలో పాలుపంచుకుని ఆ అమ్మ బాధను మేము తీర్చినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది అని ఎన్ఆర్ఐ జనసైనికులు బాబి నాయుడు, రామకృష్ణ, పాండురంగ తెలియజేశారు. ఆ తల్లి ఆపరేషన్ కు సహకరించి ఆపరేషన్ చేయించి నటువంటి ఎన్నారైలను మరియు జన సైనికులం జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను అని తలుగు రమ్యశ్రీ గారు మరియు వాళ్ళ తల్లి ఈశ్వరి గారు తెలియజేశారు. కష్టాల్లో ఉన్న మాకు జనసైనికులు అండగా నిలబడటం చాలా సంతోషంగా ఉంది అని చెప్పడం జరిగింది. అదేవిధంగా కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేసి ఆపరేషన్ చేయించినటువంటి ఎన్నారైలకు జనసైనికులకు జనసేన వీర మహిళ రమ్య శ్రీ గారు మరియు వారి తల్లి ఈశ్వరి గారు మరియు ఖమ్మం జిల్లా కొత్తగూడెం జనసైనికులు ఎన్నారై బాబి నాయుడు రామకృష్ణ పాండురంగ కు ఆపరేషన్ నిమిత్తం సహాయపడిన జనసైనికులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## లివర్ సమస్యతో బాధపడుతున్న అంగర శ్రీనుకు రూ.13500 ఆర్థిక సాయం అందించిన జనసైనికులు



ఉండి ( జనస్వరం ) : ఈ కరోనా విపత్కర సమయంలో నిత్యం ఏదో ఒక మూల జనసేన పార్టీ జనసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. లాక్ డౌన్ నేపథ్యంలో ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ జనసేనాని పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తమవంతు సాయం చేస్తున్నారు. వ్యక్తిగత ఇబ్బందుల్లో ఉన్న వారికి సైతం పార్టీలకు అతీతంగా జనసైనికులు అండగా నిలబడుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పరిధిలోని కాళ్ల మండలం, బొండాడ గ్రామానికి చెందిన అంగర శ్రీను అనే లారీ డ్రైవర్ కొంత కాలంగా లివర్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బొండాడ గ్రామానికి చెందిన జనసైనికుడు నిమ్మల రాఘవ(యమహా) వారి కుటుంబానికి పార్టీ తరఫున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ఈమేరకు విషయాన్ని కాళ్ల మండల జనసైనికులకు తెలియ చేశారు. అంతా కలసి రూ.13,500 సమీకరించి బాధితునికి అందచేశారు. జనసైనికులను సేవా మార్గం వైపు నడిపిస్తున్న పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. జనసైనికుడు నిమ్మల రాఘవ మాట్లాడుతూ జనసేనాని ఆశయ సాధనలో భాగంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

## గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఆకతాయిలు, మరమ్మత్తులు చేసిన జనసైనికులు



సోమేశ్వరం ( జనస్వరం ) : స్వతంత్ర భరతావనిలోమనజాతీయనాయకులవిగ్రహాలకు రక్షణ లేకుండా పోయింది. వీధికి ఒక రాజకీయ విగ్రహాన్ని నిర్మించిన మన రాజకీయ నాయకులు, ఊరిలో ఉన్న ఒక జాతీయ నాయకుడి విగ్రహాన్ని కాపాడలేని దుస్థితిలో ఉన్నాం. అధికారులు సైతం జాతీయ నాయకుల విగ్రహాలకు తగిన రక్షణ కల్పించడం లేదు. కొంతమంది ఆకతాయి వెధవలు జాతీయ నాయకుల విగ్రహాలను పగులకొట్టి వికృతానందాన్ని పొందుతున్నారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో చూస్తూనే ఉన్నా వారి మీద చర్యలు మాత్రం ఉండడం లేదు. వివరాల్లోకి వెళ్తే తూర్పుగోదావరి జిల్లా సోమేశ్వరం గ్రామం కరోనా కేసులు ఎక్కువగా ఉండడం వల్ల రెడ్ జోన్ గా కొనసాగుతోంది. ఈ సమయంలో సోమేశ్వరంలోని బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొంతమంది ఆకతాయులు చేయి విరగ్గొట్టారు. చేతిలో ఉన్న కర్రను కూడా ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సోమేశ్వరం జనసైనికులు ఆ విగ్రహాన్ని తిరిగి మరమ్మత్తులు చేశారు. అలాగే ఆ ప్రాంతాన్ని మొత్తం కూడా పరిశుభ్రం చేశారు. జనసైనికులు మాట్లాడుతూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని తక్షణమే అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాకా కోటేశ్వరరావు, శాకా బాబీ, శాకా నాగేంద్ర, పిడక మణికంట, మల్లేశ్, బుద్ధాల నరేంద్ర, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసి, ఇసుక కొరత తీర్చకపోతే నిరాహార దీక్ష చేస్తామన్న ఇచ్చాపురం జనసైనికులు



ఇచ్చాపురం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లాలో ఇచ్చాపురం నియోజకవర్గంలో ఇసుక అందుబాటులో లేకపోవటంతో భవన నిర్మాణ కార్మికులు చాలా కష్టాలు పడుతున్నారు. వారిని కష్టాలు నుండి గట్టు ఎక్కించాలి అంటే ఇసుక అందుబాటులోకి తేవాలి. ఈ ఇసుక కొరతతో మరెందరో కార్మికులు ఉపాధి కోల్పోయి పూట గడవడం కష్టంగా మారింది. ఇలా కార్మికులు కష్టాలు బారినపడకుండా ఇసుక రీచ్ లను ఏర్పాటు చెయ్యాలి అని పలుమార్లు దాసరిరాజు గారు ఇచ్చాపురం తహసీల్దార్ గారికి వినతిపత్రం అందించి కోరుకోవటం జరిగింది. కానీ అధికారులలో ఎటువంటి స్పందన కనబడకపోవడంతో ఇచ్చాపురం MPDO గారికి వినతిపత్రాన్ని అందించి సమస్యను పరిష్కరించాలని ఇచ్చాపురం జన సేన పార్టీ సమన్వయకర్త దాసరిరాజు గారు కోరడం జరిగింది. రానున్న మూడు రోజుల్లో ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసి ఇసుక కొరత తీర్చకపోతే ఆగస్ట్15వ తేదీన ఇచ్చాపురంలో జనసేన పార్టీ తరుపున నిరాహారదీక్ష చేపడతామని దాసరిరాజు గారు స్పష్టం చేశారు. ఉదయం తొమ్మిది గంటలు నుండి సాయంత్రం 5గంటలు వరకు నిరాహారదీక్ష చేపడతామని దాసరిరాజు గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పనదుర్యోధన రెడ్డి, సంతోష్ మహరణ, ఢిల్లీ బిసాయి, భాస్కర్ రావు, దాసరి శేఖర్, అఖిరా, సాయి తులసి దాస్, మణి, రవి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.





న్యూస్ ( జనస్వరం ) : 74 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు హైదరాబాదులోని కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కరోనా నేపథ్యంలో నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మంగళగిరి కార్యాలయంలో కూడా పి.ఏ.సి సభ్యులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ గారు పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు .

## కరోనా రోగులకు పండ్లను అందించిన రామచంద్రపురం జనసేన నాయకులు



రామచంద్రాపురం ( జనస్వరం) : రామచంద్రపురం పట్టణం ఏరియా హాస్పిటల్ లో ఉన్న కరోనా బారిన పడిన వారికి త్వరగా కోలుకోవాలని ఇమ్యూనిటీ పెంచే ఉద్దేశంతో ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. రామచంద్రపురం నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో ప్రజలు త్వరగా కోలుకుని ఆరోగ్యవంతంగా ఉండాలనే మంచి ఉద్దేశ్యం తో ఈ రోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కరోనా విపత్కర సమయంలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో సహాయం చేయడం ఒక జనసేన పార్టీకే సాధ్యం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు , అక్కిరెడ్డి శ్రీను గారు, బుంగారాజు గారు, రాంబాబు నాయుడు, తోటరామక్రిష్ణ, కర్రా నాగేశ్వరరావు, ప్రసాద్ తదితర జనసైనికులు, బిజెపి నాయకులు పి. కేశవ రాఘవేంద్రరావు గారు, వెత్సా చంద్రగుప్త గారు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పక్క రాష్ట్రానికి వెళ్ళి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న జనసైనికుడు



ఇచ్చాపురం ( జనస్వరం ) : జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చిన ఇచ్చిన జనసేవ కార్యక్రమంలో భాగంగా జనసైనికులు రక్తం ఇవ్వడానికి పక్క రాష్ట్రాలకు కూడా వెళ్ళి ఇవ్వడం సంతోషకరం. వివరాల్లోకి వెళ్తే ఇచ్చాపురం నియోజకవర్గ నాయకులు తిప్పన దుర్యోధన రెడ్డి గారు పవన్ కళ్యాణ్ గారు పిలుపు మేరకు ఈ కరోనా క్లిష్ట పరిస్థితుల్లో సుమారుగా 400 యూనిట్స్ బ్లడ్ రోగులకి ఇప్పించారు. మందపల్లి గ్రామానికి చెందిన జగదీశ్ సాహుకి (వయస్సు 24) హార్ట్ సర్జరీ కోసం 'O' నెగిటివ్ బ్లడ్ అవసరమైతే , ఇచ్చాపురం నుండి భువనేశ్వర్ (ఒరిస్సా) వెళ్లి ప్రైవేటు హాస్పటల్ లో ఉన్న జగదీష్ సాహు గారికి ఇచ్చాపురం నియోజకవర్గ నాయకులు తిప్పన దుర్యోధన రెడ్డి గారు వెళ్లి రక్త దానం చేశారు. సమయానికి రక్తం ఇచ్చి ఆదుకున్న తిప్పన దుర్యోధనకు అభినందనలు.

## జనసేన ప్రెస్ నోట్స్

### జనసేన - బీజేపీ ఉమ్మడి కార్యాచరణతో రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు

రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా జనసేన, భారతీయ జనతా పార్టీ కలసికట్టుగా ముందుకు వెళ్తాయని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన ఉమ్మడి కార్యాచరణను రూపొందించుకొని అడుగులు వేస్తామని తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన్ని శ్రీ పవన్ కల్యాణ్ గారు అభినందించారు. ఈ సందర్భంగా అమరావతి, రాష్ట్ర ఆర్థిక స్థితి, కేంద్ర నిధులను రాష్ట్రంలో వ్యయం చేస్తున్న తీరు, వర్తమాన రాజకీయ స్థితిగతులు తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "శ్రీ సోము వీర్రాజు గారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా వారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై కలిసి పని చేయడం గురించి మాట్లాడుకున్నాం. అమరావతిలోని రైతుల సమస్య, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడుకున్నాం. ఈ రోజు మా మధ్య ప్రస్తావనకు వచ్చిన అంశాలపై మరింత కూలంకషంగా చర్చిస్తాం. జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, ఇతర సభ్యులు, బీజేపీ సభ్యులతో కలిసి ఉమ్మడి కార్యాచరణ రూపొందిస్తాం" అన్నారు. శ్రీ సోము వీర్రాజు గారు మాట్లాడుతూ "ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికంగా బలపడేందుకు అన్ని అవకాశాలు ఉన్న రాష్ట్రం. అన్ని వనరులూ, సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం. ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో జనసేన, బీజేపీ ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తాం. వాటికి కేంద్ర ఆలోచనలను మిళితం చేసి... కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు అమలవుతున్న తీరును, శ్రీ నరేంద్ర మోడీ గారి ఆలోచనలను శ్రీ పవన్ కల్యాణ్ గారి నాయకత్వంలో ప్రజల ముందుకు తీసుకువెళ్తాం. 2024నాటికి రాష్ట్రంలో బలమైన శక్తిగా రూపుదిద్దేందుకు ఒక ప్రణాళిక తీసుకుంటాం. అమరావతి విషయంలో కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసినప్పటికీ రైతాంగానికి సంబంధించిన అంశాల్లో క్షుణ్ణంగా అధ్యయనం చేసి వారికి ఏ విధమైన సాయం చేయగల అవకాశం ఉందో ఆలోచన చేస్తాం. వారికెలాంటి నష్టం లేని ఆలోచనను తెలియచేసే ప్రయత్నం చేస్తాం" అన్నారు.

### విశాఖ ఒడిలో నిప్పుల కుంపటి

అమ్మోనియం నైట్రేట్ బహుళార్థక ప్రయోజనాలు గల రసాయనం. జాగ్రత్తగా వాడుకుంటే ప్రగతి ఫలాలు అందిస్తుంది. ఏమాత్రం అజాగ్రత్తగా వహించినా ఊహించలేని విధ్వంసాన్ని కలిగిస్తుంది. ఇటీవల రసాయనం లెబనాన్ రాజధాని బీరూట్ లో సృష్టించిన విధ్వంసం తలుచుకుంటేనే భయం వేస్తుంది. బీరూట్ లోని గోదాములో నిల్వ ఉంచిన అమోనియం నైట్రేట్ రసాయన చర్య కారణంగా పేలుడు సంభవించి 158 మంది అగ్నికి ఆహుతి అయ్యారు. మరో నాలుగు వేల మంది తీవ్రంగా గాయపడ్డారు. భవనాలు పేక మేడల్లా కూలిపోయాయి. బీరుట్ నగరంలో సగం జనాభా జీవితాలు అతలాకుతలం అయ్యాయి. దాపుగా 200 కిలోమీటర్ల వరకూ శబ్దం వినిపించింది. ఈ ప్రమాదంలో 2750 మెట్రిక్ టన్నుల అమ్మోనియం నైట్రేట్ పేలింది.

అయితే మన పోర్టు నగరమైన విశాఖపట్నంలో ప్రస్తుతం సుమారుగా 19500 మెట్రిక్ టన్నుల అమ్మోనియం నైట్రేట్ నిల్వ ఉంది. బీరూట్ లో పేలిన దానికంటే సుమారుగా 8 రెట్లు ఎక్కువ. మరి ఇది పేలితే ఆ ప్రమాదాన్ని ఊహించగలమా? మనదేశం మొత్తం అవసరాల కోసం అమ్మోనియం నైట్రేట్ రసాయనం విశాఖ ఓడరేవు ద్వారా మాత్రమే దిగుమతి అవుతోంది. ఇది ప్రమాదకరమైన రసాయనం అయినందున కేవలం విశాఖ ఓడరేవులో మాత్రమే దిగుమతి అవుతోంది. ఇక్కడి నుంచి దేశం మొత్తం సరఫరా అవుతోంది. సరుకును నిల్వ చేయడానికి ఇక్కడ ఏడు గోదాములు ఉన్నాయి. ప్రతి ఏటా సుమారుగా 2.7 మెట్రిక్ టన్నుల సరుకును విశాఖ ఓడరేవుకు దిగుమతి అవుతోంది. కావున అధికారులు, ప్రభుత్వం భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### విజయవాడ కోవిడ్ కేర్ సెంటర్ ప్రమాదం బాధాకరం

విజయవాడ స్వర్ణ ప్యాలెస్ లో ఉన్న కోవిడ్ కేర్ సెంటర్ లో అగ్ని ప్రమాదం చోటు చేసుకొని 11 మంది మృత్యువాత పడ్డారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను. కరోనా వైరస్ తో బాధపడుతూ చికిత్స కోసం ఇక్కడికి చేరిన వారు ఈ విధంగా ప్రమాదం బారిన పడడం అత్యంత విషాదం. మృతుల కుటుంబాలకు నా తరుపున, జనసేన పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరుతున్నాను.

రమేశ్ హాస్పిటల్ కు అనుబంధంగా హోటల్ లో నడుస్తున్న ఈ కోవిడ్ కేంద్రంలో రక్షణ ఏర్పాట్లు ఎలా ఉన్నాయి? ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటే అత్యవసర మార్గాల ద్వారా బయటపడే వ్యవస్థలు ఎలా ఉన్నాయి ? ఈ ఘటనకు కారణాలు ఏమిటి ? లోపాలు ఏమిటి? సమగ్ర విచారణ చేయించాలి. ఈ ఘటన నేపథ్యంలో వివిధ హోటల్స్, భవనాల్లో నడుస్తున్న కోవిడ్ కేంద్రాల్లో రక్షణ చర్యలపై సమీక్ష నిర్వహించాలి.

### విమాన ప్రమాదం బాధాకరం

కేరళలోని కోజికోడ్ విమానాశ్రయంలో జరిగిన విమాన ప్రమాదంలో ఇరువురు పైలెట్లు, పదిహేడు మంది ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరం. ప్రయాణం చివరి నిముషాలలో ఊహించని ఈ ప్రమాదం జరగడం విధి వైపరీత్యం. గల్ఫ్ నుంచి ప్రయాణం చేసినవారు మాతృభూమిపై కాలు మోపే లోపలే మృత్యువు ప్రమాదం రూపంలో కాటు వేసింది.ఈ విమానాన్ని నడిపిన వింగ్ కమాండర్ శ్రీ దీపక్ వసంత్ సాథే, కెప్టెన్ శ్రీ అఖిలేష్ కుమార్ లు విమాన యానంలో ఎంతో అనుభవం ఉన్న పైలెట్లు. అయినప్పటికీ ఈ విమానం ప్రమాదానికి గురవడం దురదృష్టకరం. ముఖ్యంగా వింగ్ కమాండర్ శ్రీ దీపక్ వసంత్ సాథే గతంలో భారత వాయుసేనలో చిరస్మరణీయ సేవలు అందించారు. వ్యక్తిగతంగా కూడా నాకు ఆయన తెలుసు. ఈ ప్రమాదంలో ఆయన కూడా దుర్మరణం పాలవడం నన్ను తీవ్రంగా కలచివేసింది. వాయుసేనలో శ్రీ సాథే అందించిన సేవలు, చూపిన ధైర్య సాహసాలు ఎన్నటికీ మరువలేము. ఈ ప్రమాదంలో అశువులు బాసిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను.

### చట్టాలపై ప్రచారం తప్ప మహిళల మానప్రాణాలకు రక్షణ ఏదీ?

( మొదటి పేజీ తరువాయి)

అటవీ భూమిని తనఖాపెట్టుకోవడమే చట్టరీత్యా నేరం. ఆ భూమిని స్వాధీనం చేసుకొని, శ్రీమతి మంత్రుబాయి కుటుంబాన్ని ఆ భూమిలోకి అడుగుపెట్టకుండా చేశారని తెలిసింది. గిరిజనులపై ఈ విధంగా దౌర్జన్యాలకు పాల్పడుతూ, అటవీ భూములను గుప్పిటపెట్టుకొంటున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి. అధికార పార్టీ అండ ఉండటంతో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు అనే ప్రజల ఆందోళనపై ప్రజాస్వామ్యవాదులు, గిరిజన సంఘాలు దృష్టిపెట్టాలి.

కర్నూలు జిల్లా వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో వాగు వంతెన నిర్మాణపనుల దగ్గర పని చేసే ఓ గిరిజన మహిళపై సామూహిక అత్యాచారం చోటు చేసుకొంటే పోలీసులు కేసు నమోదు చేసుకోలేదని వివిధ మాధ్యమాల ద్వారా తెలిసింది. భర్త కళ్లెదుటే అత్యాచారం చేశారని బాధితురాలు చెప్పినా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇక చట్టాలు చేసి ఏమి ప్రయోజనం? మహిళకు ఏ కష్టం వచ్చినా ఎక్కడైనా ఫిర్యాదు చేసేలా తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ముఖ్యమంత్రి చెప్పుకొంటున్నా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. కర్నూలు జిల్లాలో తన బిడ్డ సుగాలీ ప్రీతిపై అత్యాచారం చేసి చంపేశారని ఆమె తల్లి ఏళ్ల తరబడి పోరాడాల్సి వచ్చింది. ఆమెకు మద్దతుగా జనసేన కర్నూలులో ర్యాలీ చేస్తే తప్ప కేసును సిబిఐకి అప్పగించలేదు. ప్రతి కేసు విషయంలో చర్యల కోసం ప్రజలకు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు ఉంది.

రాజమండ్రి దగ్గర ఒక దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చోటు చేసుకొంది. ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకొంటున్నా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించడం. వారిపై రాజకీయ ఒత్తిళ్ళు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం అవుతోంది. దళిత వర్గానికి చెందిన మహిళ హోమ్ శాఖ మంత్రిగా ఉన్న రాష్ట్రంలో మహిళలపై ఇలాంటి అమానుషాలు చోటు చేసుకోవడం బాధాకరం. శివాపురం తండా, వెలుగోడు ఘటనలకు బాధ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.

## జనసైనిక్ పంచ్

శ్రీ శ్రీనివాస్ కుసుమపూడి (జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి)

» చట్టవిరుద్ధమైన మూడు ముక్కలాటని అసలు ఆడడమే తప్పు. పబ్లిక్కే ఒప్పుకోరు. అటువంటిది ప్రధానిని పిలుస్తాను, రిబ్బన్ కట్ చేయిస్తాను అంటే ఎలా ఒప్పుకుంటారనుకున్నారు సారూ?

» రాయలసీమ ఎత్తిపోతల పథకం లాంటి నీటిప్రాజెక్టుల విషయంలో ఇరువురు సిఎంలూ ఒక్కసారి సమావేశమై చర్చించుకుంటే సమస్య పరిష్కారమై పోతుంది కదా! ఇద్దరి మధ్యా మంచి సఖ్యతే ఉంది కదా! అలా చేయకుండా కోర్టుల్లో పిటీషన్లు వేయడం, కృష్ణా-గోదావరి బోర్డులకి ఫిర్యాదులు చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటంటారు?

» నాలుగు సంవత్సరాలకి రూ. 75,000 లు, సంవత్సరానికి రూ.18,750లు, నెలకి రూ.1,562.50 పై.లు. అంటే రోజుకి రూ. 52.08 పై.లు ఇచ్చి అక్కాచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపడం అంటే, నిజంగా సాహసమే!

» 'చేయూత' నందించడానికి సార్ కి అగ్రవర్ణాలలో నిరుపేద అక్కా చెల్లెమ్మలే కనిపించలేదంటారా? ఏది ఏమైనా, కులాలవారీగా విభజించి రైతులకు 'భరోసా', మహిళలకు 'చేయూత' నివ్వడం ఏదైతే ఉందో..!

### స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
### వజ్రోత్సవాలను శోభాయానంగా జరుపుకొందాం

స్వాతంత్ర్యం దినోత్సవం.ఒక అనిర్వచనీయ ఉత్తేజం కలిగించే వేడుక. కులమతాలకు అతీతంగా భారతీయులు అందరూ జరుపుకొనే ఒక మహత్తరమైన పండుగ. రెండు వందల సంవత్సరాల పాటు సాగిన పరాయి పరాయి పాలనలో ఎన్నో ఆకృత్యాలను భరతమాత చవి చూసింది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను తృణపాయంగా అర్పించారు. వారి త్యాగాల ఫలితంగా భరతమాత దాస్య శృంఖలాలు తెగిపడ్డాయి. అందుకు గుర్తుగా మన త్రివర్ణ పతాకం నింగిలో రెపరెపలాడింది. ఇంతటి విశిష్టమైన స్వతంత్ర దినోత్సవం సందర్భంగా భారతీయులు అందరికీ నా తరుపున, జనసేన పార్టీ తరుపున అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మనకు స్వతంత్ర్యం సిద్ధించి 73 సంవత్సరాలు పూర్తి అయ్యి, 74 వ సంవత్సరంలోకి అడుగుపెట్టాము. ఆగష్టు 15 వస్తుందంటే దేశం అంతా శోభాయానంగా వెలిగిపోయేది. కవాతులు, సాంస్కృతిక ప్రదర్శనలతో అంగరంగ వైభవంగా ఈ వేడుకని జరుపుకునే వాళ్ళం. అయితే ఈ సారి కోవిడ్ మహమ్మారి మనపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇటువంటి తరుణంలో ఆడంబరంగా కాకుండా సాంప్రదాయబద్ధంగా ఈ వేడుకను చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ వేడుకను ఆడంబరాలు లేకుండా సాంప్రదాయబద్ధంగా చేసుకొందాం.

## జనసేన హెల్పింగ్ హ్యాండ్స్ - కువైట్ వారి ఆధ్వర్యంలో జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు సందర్భంగా 35 రోజుల సేవా కార్యక్రమాలు

న్యూస్ ( జనస్వరం ) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను జనసేన హెల్పింగ్ హ్యాండ్స్ - కువైట్, వ్యవస్థాపక అధ్యక్షులు గంగారపు చంద్రశేఖర్, కంచన శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో 35 రోజుల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

9 వ రోజు ( 09 ఆగష్టు )

కడప నగరంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో ఈ పెద్దల సమక్షంలో వృద్ధులకు సాపలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



10 వ రోజు ( 10 ఆగష్టు )

కడప నగరంలో రెండు నిరుపేద మైనార్టీ కుటుంబాలకు ఐదు వేల రూపాయల విలువ గల నిత్యావసర సరుకుల కిట్లు ఇందులో రెండు బియ్యం ప్యాకెట్లు 20 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.



11 వ రోజు ( 11 ఆగష్టు )

వీరబల్లి మండలం వంగిమల్ల పెద్దూరు గ్రామంలో నివాసముంటున్న షేక్ బాషు, ఫాతిమా, గార్లకు ఐదు వేల రూపాయల విలువ గల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు (ఇందులో రెండు బియ్యం ప్యాకెట్లు మరియు 20 రక రకాల సరుకులు) ఉన్నాయి.



12 వ రోజు ( 12 ఆగష్టు )

జనసేన పార్టీ కార్యకర్త పెంచలయ్య గారికి 5000 రూపాయల విలువగల నిత్యావసర సరుకులు ( ఇందులో రెండు బియ్యం ప్యాకెట్లు 20 రకాల సరుకులు) మరియు ఐదు వేల రూపాయల ఆర్ధిక సహాయం అందజేశారు.



13 వ రోజు ( 13 ఆగష్టు )

సుండుపల్లి మండలంలోని దేవాండ్లపల్లిలోని నాగరాజ అనే యువకుడు పుట్టుకతోనే గుండె మరియు ఊపిరితిత్తుల సమస్య తో బాధపడుతున్న ఇతనికి 5 వేల రూపాయలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.



14 వ రోజు ( 14 ఆగష్టు )

ఒక నిరుపేద మైనార్టీ కుటుంబానికి ఐదు వేల రూపాయలు విలువగల నిత్యావసర సరుకులు (ఇందులో రెండు బియ్యం ప్యాకెట్లు 20రకాల సరుకులు పంపిణీ) చేశారు.



15 వ రోజు ( 15 ఆగష్టు )

నందలూరులోని పోలీస్ అధికారులకు,పత్రిక విలేకరులకు మరియు స్కాట్ టీం సభ్యులకు కరోనా శానిటరీ వస్తువులను అందించారు.



## ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలో జనసేన కార్యాలయం ఏర్పాటు



ఇచ్ఛాపురం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలో క్లిష్టమైన పరిస్థితుల్లో జనసేన పార్టీ ప్రజలు అందరికి మరింతగా అందుబాటులో ఉండాలి అని ఉద్దేశ్యంతో అందరికి అనుకూలమైన చోటు అయిన ఇచ్ఛాపురం SBI బ్యాంక్ ఎదురుగా జనసేన పార్టీ నూతన కార్యాలయమును ఇచ్ఛాపురం జనసేన పార్టీ సమన్వయ కర్త దాసరి రాజు గారు చేతుల మీదుగా పూజలు నిర్వహించి కార్యాలయమును ప్రారంభించటం జరిగింది. కార్యక్రమం అనంతరం జనసైనికులతో మాట్లాడుతూ మీ పరిధిలో ఎటువంటి సమస్య ఉన్న పార్టీ కార్యాలయంలో తెలియచేయండి. మీ సమస్యలు మీద పోరాటం చేసి పరిష్కారం చేయటం కోసమే మేము అంతా రాజకీయాల్లోకి వచ్చింది అని తెలిపారు. పార్టీ లో ఎవరన్నా కొత్తగా జాయిన్ అవ్వాలనుకున్న నేరుగా పార్టీ కార్యాలయన్ని సంప్రదించండి. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం పార్టీ ముఖ్య నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ తరుపున పుత్తూరు మున్సిపాలిటీ ఆసుపత్రికి రూ.16 వేల సామాగ్రి అందజేత



న్యూస్ ( జనస్వరం ) : జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ తరుపున పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు సందర్భంగా 30 రోజులు 30 ప్రాంతాలలో 30 సేవాకార్యక్రమంలో భాగంగా జనసేన ఎన్నారై సేవా సమితి ఆధ్వర్యంలో పుత్తూరు మున్సిపాలిటీ ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు 16,000 విలువగల ప్రింటర్, శానిటైజర్ మరియు మాస్కులు నగరి ఆస్పత్రి సిబ్బంది సమక్షంలో వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లం రమణ, కొత్తపల్లి శ్రీనివాసులు, రామచంద్ర నాయక్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.




జనస్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైనవాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl

## 20 మందికి ప్రయివేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ కు నిత్యావసర సరుకులు అందజేసిన జనసేన నాయకులు బండి రామకృష్ణ



మచిలీపట్నం (జనస్వరం) : ఈ కరోనా విపత్కర సమయంలో అందరి జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. చాలా మంది ఉపాధి కోల్పోయి కుటుంబాన్ని పోషించలేని స్థితిలో ఉన్నారు. ప్రయివేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ కు కళాశాలలు తెరవడకపోవడంతో ఆయా కాలేజీ యాజమాన్యాలు వారిని ఉద్యోగంలోని తీసివేసిన సందర్భాలు చూస్తూనే ఉన్నాము. అయితే 5 నెలలు నుంచి జీతాలు లేక ఎంతో ఇబ్బంది పడ్తున్న ప్రయివేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్లో 20 మందికి నిత్యావరాలను అందజేసిన జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జి శ్రీ బండి రామకృష్ణ గారు వారికి అందజేశారు. అలాగే వారికి ఏం కష్టం వచ్చినా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.